
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన రోడ్డు

# అభివృద్ధిలో అదుర్స్

## నేడు మరోసారి పట్నానికి రానున్న ముఖ్యమంత్రి

- సీఎం కేసీఆర్ చొరవతో జిల్లాలోనే ప్రగతిపథంలో ముందున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం
- పదేండ్ల కాలంలో రూ 2,931కోట్లతో పలు అభివృద్ధి పనులు
- తాగునీరు, రోడ్లు, విద్యావైద్యం, తదితర మౌలిక వసతుల కల్పన
- మరిన్ని సమస్యలు తీరుతాయని ఆశిస్తున్న ప్రజలు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 13 : సమస్యల పరిష్కారానికి గత ఉమ్మడి ప్రభుత్వాల పాలనలో ఉద్యమాలే శరణ్యమని భావించారు ఇబ్రహీంపట్నం ప్రజలు. కానీ.. తెలంగాణ ఏర్పాటై కేసీఆర్ సీఎం అయిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో సకల సౌకర్యాలు సమకూరడంతో వారు అభివృద్ధి మంత్రాన్ని జపిస్తున్నారు. గత పాలకుల హయాంలో తాగునీరు, విద్యావైద్యం, రోడ్ల అభివృద్ధి తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రజలు ఆందోళనలు, నిరసన కార్యక్రమాలను చేపట్టేవారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికీ తాగునీరు సరఫరా.. మిషన్ కాకతీయతో చెరువులు, కుంట ల్లో మరమ్మతులతోపాటు పూడికతీత తీయడంతో నీటి నిల్వ సామర్థ్యం పెరిగింది. మన ఊరు–మన బడి కార్యక్రమం కింద ప్రభుత్వ బడులను బాగు చేయుట..రైతుబంధు పెట్టుబడి సాయాన్ని అందించి అప్పుల తిప్పలను తప్పించడంతో అన్నదాతలు ఏ టెన్షన్ లేకుండా వ్యవసాయాన్ని చేసుకుంటున్నారు. అయితే గత పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఐదుసారు పర్యటించి దాదాపుగా రూ. 2931 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్రంలోనే ఆదర్శ సెగ్మెంట్‌గా ఇబ్రహీంపట్నాన్ని నిలిపా రు. కాగా నేడు సీఎం కేసీఆర్ మరోమారు ఇబ్రహీంపట్నానికి విచేస్తున్న సందర్భంగా మరిన్ని అభివృద్ధి పనులకు నిధులను కేటాయిస్తారని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు.

### నియోజకవర్గంలో గత పదేండ్లలో జరిగిన అభివృద్ధి పనులు

- నగరంలోని లక్డికాపూల్‌లో జిల్లా ప్రజలకు దూరంగా ఉన్న కలెక్టరేట్ కార్యాలయాన్ని కొంకరకలాన్‌లో ఏర్పా చేశారు.
- నగరంలోని గోషామహల్‌లో ఉన్న ఆర్డీవో కార్యాలయాన్ని ఇబ్రహీంపట్నంలో.. హస్తినాపురంలో ఉన్న ఆర్టీవో కార్యాలయాన్ని మన్నేగూడలో ఏర్పాటు చేశారు
- నగరంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖ ఎస్సీ కార్యాలయాన్ని ఇబ్రహీంపట్నానికి తీసుకొచ్చారు.
- రూ.684 కోట్లతో 33 రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చడంతో సులభతరమైన రవాణా సౌకర్యం
- రూ 698 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు
- రూ. 248 కోట్లతో పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణం పూర్తి
- రూ 280 కోట్లతో ఇబ్రహీంపట్నం, ఆదిబట్ల, తుర్కయాంజాల్, పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీల అభివృద్ధి
- రూ. 53 కోట్లతో హెచ్ఎండీఏ ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు
- రూ. 9 కోట్లతో టీఎస్ఐఎస్ ద్వారా అభివృద్ధి పనులు
- రూ. 37 కోట్లతో ఇబ్రహీంపట్నంలో వంద పడకల దవాఖాన ఏర్పాటు
- రూ. 189 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటు
- రూ. 34 కోట్లతో మన ఊరు– మన బడి కింద పాఠశాలల అభివృద్ధి
- రూ. 29 కోట్లతో గురుకుల విద్యాలయాలకు భవనాల నిర్మాణం
- రూ. 19 కోట్లతో వివిధ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం
- రూ. 25 కోట్లతో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం పూర్తి
- రూ. 14 కోట్లతో సాగర్ రహదారి వెంట సెంట్రల్ లైట్ల ఏర్పాటు
- రూ. 109 కోట్లతో చెరువుల అభివృద్ధి, సుందరీకరణ
- రూ. 84 కోట్లతో సబ్‌స్టేషన్ల నిర్మాణం
- రూ. 9 కోట్లతో పల్లెలు, పట్టణాల్లో నర్సరీల నిర్మాణం

### అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించండి

నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ చొరవతో వేలా ది కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టా. మరోమారు అవకాశమిస్తే మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ సెగ్మెంట్‌గా ఇబ్రహీంపట్నాన్ని నిలుపుతా. ఇబ్రహీంపట్నం నుంచి మాల్ వరకు నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయడంతోపాటు శివన్నగూడ ఎత్తిపోతల ద్వారా 84 వేల ఎకరాలకు సాగునీటిని అందిస్తా. అలాగే ఎల్బీనగర్ నుంచి బొంగుళూరు వరకు.. ఎల్బీనగర్ నుంచి పెద్ద అంబర్‌పేట వరకు మెట్రో రైలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తా. జాపాల్, రంగాపూర్‌లలో నక్షత్రశాలకు చెందిన 200 ఎకరాలలో ఇం జినీరింగ్, పీజీ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా. పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలను తీసుకొచ్చి రానున్న మూడేండ్ల కాలంలో 30 వేల మంది స్థానిక నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగాలు కల్పిస్తా. ఎలిమినేడు, బలిజగూడ, తాళ్లపల్లిగూడ, మొండిగౌరెల్లి గ్రామాల్లో ఎలక్ట్రానిక్ పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటా. నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీల్లోని అన్ని వార్డుల్లో రూ. వంద కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తా.

-మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే



### సెగ్మెంట్‌లోని లబ్ధిదారులకు వివిధ పథకాల ద్వారా అందిన ఆర్థిక సాయం

- రైతుబంధు పథకం కింద రూ.58,986 మంది రైతులకు పది విడుతల్లో రూ. 891 కోట్ల ఆర్థిక సాయం అందజేత
- రుణమాఫీ కింద సెగ్మెంట్‌లోని 20,488 మంది రైతులకు రూ. 105కోట్ల 75 లక్షల రుణాలు మాఫీ
- 26,084 కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందిన మొత్తం రూ. 26 కోట్లు
- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద 4961 కుటుంబాలకు రూ. 42 కోట్ల ఆర్థిక సాయం
- రైతుబీమా కింద 702 మంది రైతులకు అందిన ఆర్థిక సాయం రూ. 35 కోట్లు
- నియోజకవర్గంలో ఆసరా పింఛన్ల కింద 35,281 మందికి రూ. 829 కోట్లు పంపిణీ
- కేసీఆర్ కిట్ పథకం కింద 19,011 మందికి చేకూరిన లబ్ధి రూ 11కోట్లు



ఇబ్రహీంపట్నంలో ఏర్పాటు చేసిన ఆర్డీవో కార్యాలయం


కొంగరకలాన్‌లో చురుగ్గా సాగుతున్న ఫాక్స్‌కాన్ కంపెనీ నిర్మాణ పనులు





WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15–21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.